



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 07 సెప్టెంబర్ 2025 పేజీలు 04




ప్రమాదాలు జరుగుతున్నా

## పట్టించుకోరా?

బోథ్,సెప్టెంబర్06,సూర్య మేజర్ న్యూస్:

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని పొచ్చేర క్రాస్ రోడ్డు నుండి సోనాల మండల కేంద్రం మీదుగా మహారాష్ట్ర వైపుకు వెళ్లే అంతరాష్ట్ర రహదారిపై కనుగుట్ట సమీపంలో గల పెద్ద వాగు దగ్గర, కౌట, సాకేర గ్రామల సమీపంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ అంతరాష్ట్ర మార్గం గుండా నిత్యం వందలాది వాహనాలు తమ రాకపోకలను కొనసాగిస్తుంటాయి. ఈ గుంతల కారణంగా ఇప్పటికే ఈ మార్గంలో పదుల సంఖ్యలో వాహనదారులు ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలయ్యారు. వాహనదారులు గుంతలను తప్పించే క్రమంలో కొన్ని సార్లు, గుంతల నుండి వెళ్లే సమయంలో మరికొన్ని సార్లు ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతలు పడిన చోట హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేయకపోవడం అధికారుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. ఈ మార్గంలో గుంతలతో పాటు రోడ్డు కి ఇరువైపుల పెరిగిన చెట్లు, ముళ్ల పొదలు సైతం ప్రమాదాలకు కారణమవుతున్నాయి. రోడ్డు పైకి వచ్చిన పొదల కారణంగా ముందర నుండి వచ్చే వాహనం కనిపించక పోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలకు నెలవుగా మారిన గుంతలను పూడ్చివేయడంతో పాటు రోడ్డుకు అడ్డంగా వచ్చిన పొదలను తొలగించాలని ఈ మార్గం గుండా రాకపోకలు కొనసాగించే వాహనదారులు కోరుతున్నారు. ఈ మార్గం దుస్థితిపై ఇప్పటికే నేషనల్ హ్యూమన్ రైట్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సైతం అధికారులకు ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కనీసం తక్షణ మరమ్మతులైన చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.




## బురదగా మారిన జాతీయ సర్వీస్ రోడ్డు !

చినుకు పడితే నడవ లేని పరిస్తితి !!

---

విద్యార్థుల మౌలిక వసతల

## సౌకర్యాలు కల్పనకు చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్ధానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధ,సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్ :**



కొమురం భీం ఆసిఫాబాద్ ఆకాంక్షిత జిల్లా తిర్యాణి బ్లాక్ లో అంగన్వాడి కేంద్రాలు,పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పన కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్ధానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అజ్మీర కృష్ణ లతో కలిసి సంక్షేమ శాఖ,ఇంజనీరింగ్ శాఖ, విద్యాశాఖ అధికారులతో మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ ఆకాంక్షిత జిల్లా తిర్యాణి బ్లాక్ లో చేపట్టిన చర్యలలో భాగంగా అంగన్వాడీ, పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతులు, త్రాగునీరు, ఫ్యాన్లు, ఫర్నిచర్, బాలికలకు ప్రత్యేక మూత్రశాలలు నిర్మాణం అంశాలపై ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. తిర్యాణి మండలంలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలపై పురోగతి సాధించాలని,అంగన్వాడి కేంద్రాల నిర్మాణానికి స్థలాల కొరకు స్థానిక తహసీల్దారుతో సమన్వయం చేసుకొని స్థలాలను గుర్తించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ శాఖల వారీగా పనుల పురోగతిపై సమీక్షించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు, జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారిని కళ్యాణి,ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



---

వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై కేసులను

## ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై చేసే కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్ - 2007, రాష్ట్ర నియమావళి 2011 ప్రకారం ఇకపై వయోవృద్ధుల సంరక్షణ సంక్షేమం కోసం దాఖలు చేసే కేసులు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టమ్ (టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్.) ఆన్లైన్ పోర్టల్ ద్వారా / మీసేవ కేంద్రాల ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఆఫ్లైన్‌లో కేసులు దాఖలు చేసే విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిందని, ఈ నేపథ్యంలో టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్. పోర్టల్ వినియోగం గురించి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. సీనియర్ సిటిజెన్లు తమ హక్కులను రక్షించుకోవడానికి, సమస్యల పరిష్కారం కోసం పోర్టల్ వేదికను వినియోగించుకోవాలని తెలిపారు.

---

విద్యార్థుల ఎదుగుదలలో

## ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**- ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం కొమురం భీం కాంప్లెక్స్‌లోని పి ఎం ఆర్ సి హాల్ లో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమానికి ఖానాపూర్



నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడంలో ఉపాధ్యాయుల సహకారం ఎంతో కీలకమైనదని అన్నారు. ఏ రంగంలోనైనా రాణించడానికి గురువు అవసరమని తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయులకు సముచిత స్థానం కల్పిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, బదిలీలు, పదోన్నతులు, కౌన్సిలింగ్ ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. విద్యార్థుల జీవితానికి దృఢమైన పునాది వేసి భవిష్యత్తులో సమాజం గౌరవించే స్థాయికి చేరుకోవడంలో ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమైనదని అన్నారు. ఉపాధ్యాయులు వారి గురుతర బాధ్యతను నిర్వర్తించి దేశానికి మంచి పౌరులను అందించాలని అన్నారు.


మిగితా. 2లో


---

సంకల్ప్ ప్రత్యేక కార్యక్రమంలో

## చట్టాలపై అవగాహన

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యువరాజు**



**వాంకిడి,సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా మహిళా సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 10 రోజులపాటు జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యువరాజు అన్నారు. శనివారం జిల్లాలోని వాంకిడి మండలం బెండార లోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా మహిళా, సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త శారద లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో అణిచివేతకు గురవుతున్న వర్గాలలోని మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకొని అణిచివేతను అధిగమించేందుకు ముందుకు రావాలని తెలిపారు. రాజ్యాంగం చట్టాల ద్వారా కొన్ని ప్రత్యేక హక్కులను కల్పించిందని, వరకట్న వేధింపుల నిషేధ చట్టం, బాల్యవివాహాల నిషేధం, ఫోక్సో, మహిళల అక్రమ రవాణా,


( మిగితా..2లో )

సూర్య www.suryaa.com
ఆదివారం 07 సెప్టెంబర్ 2025

# బురదగా మారిన జాతీయ సర్వీస్ రోడ్డు !

## - చినుకు పడితే నడవ లేని పరిస్తితి !!

**ఇచ్చోడ ,సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండలంలోనీ జాతీయ సర్వీస్ రోడ్డు బురద మయంగా మారింది. కనీసం నడవలేని



ఇటీవల కురిసిన వర్షాలకు బురదగా మారిన సర్వీసు రోడ్డు

స్థితి నెలకొంది.గతంలో జాతీయ రహదారిని నాలుగు వరసల జాతీయ రహదారిగా నిర్మించారు .పక్కన గల గ్రామాలకు వద్ద ,మండల కేంద్రాల వద్ద సర్వీస్ రోడ్లను నిర్మించాల్సి ఉంది. జాతీయ రోడ్డు అథారిటీ సంస్థ వారు నిర్లక్ష్యం చేయడం వల్ల నాలుగు వరుసల జాతీయ రహదారి రోడ్డు తారు రోడ్డుగా నిర్మాణానికి నోచుకోలేకపోతున్నాయి .2007 ఏడాదిలో ప్రారంభమైన జాతీయ నాలుగు వరుసల రహదారి నిర్మాణం పూర్తి అయి 15 సంవత్సరాలు గడిచిపోయిన, ఇంకా సర్వీస్ రోడ్లను నిర్మించకపోవడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తం అవుతున్నాయి. గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పెనుగంగా నుండి గోదావరి నది వరకు ఇద్దరు కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకున్నారు. అదిలాబాద్ జిల్లాలో పెనుగంగా నుండి మొదలుకొని ఇస్లాం నగర్ వద్ద వరకు ఒక కంపెనీ ఒక ప్రైవేట్ కంపెనీ వారు టెండర్ దక్కించుకున్న నాలుగు వరుసల జాతీయ రహదారిని నిర్మించి ,సర్వీసు రోడ్లను విస్మరించారు. సర్వీసు రోడ్ల లను తారు రోడ్లుగా నిర్మించక పోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరగడం వల్ల గత రెండు సంవత్సరాల క్రితం బోరజ్ వద్ద రాజకీయాలకు అతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున ధర్నాలు చేయడంతో అదిలాబాద్ ప్రాంతంలో సర్వీసు రోడ్లను నిర్మించారు.. ఇచ్చోడ మండలంలో సర్వీస్ రోడ్డు నిర్మించక పోవడం పట్ల మండల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇచ్చోడ మండలం కేంద్రం నుండి సిరికొండ మరియు సిరిసెల్మ వెళ్లే ప్రధాన మార్గాలు ఉన్నాయి. గత ఏడాదిలో సిరికొండ ప్రధాన రహదారి నుండి సిరిచెల్మ ప్రధాన రహదారి వరకు గల సర్వీస్ రోడ్డు ను తారు రోడ్డు గా నిర్మించాల్సి ఉంది. కానీ సగం వరకు నిర్మించి వదిలి వేసారు. దీంతో సిరిచెల్మ రోడ్డు గల ప్రజలు అదిలాబాద్, నిర్మల్ దూర ప్రాంతానికి వెళ్లే ప్రజలు ఇచ్చోడ కు వచ్చి వెళ్ళడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. . దేశ్ ముఖ్ కాలనీ వాసులు ఆసుపత్రి కి వెళ్ళాలన్న, ఇచ్చోడ కు రావాలన్న, పాఠశాలకు వెళ్ళాలన్న సిరిచెల్మ సర్వీస్ రోడ్డు యే ప్రధానమైనది. నాలుగు వరుసల జాతీయ రహదారి పక్కన గల సర్వీస్ రోడ్లను తారు రోడ్లుగా నిర్మించాలని గతంలో పార్లమెంట్ సభ్యులు రాథోడ్ రమేష్, గోడంనగేష్ , సోయం బాపురావు లు జాతీయ అథారిటీ బోర్డు అధికారులకు ఆదేశించిన అధికారులు నిమ్మకు నీలెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సిరిచెల్మ ప్రధాన సర్వీసు రోడ్డును తారు రోడ్డుగా మార్చాలని మండల ప్రజలు కోరుతున్నారు మరి ఈ బురద మారిన జాతీయ సర్వీసెస్ రోడ్డు తారు రోడ్డు నిర్మాణానికి మోక్షం ఎప్పుడు లభిస్తుందో వేచిచూద్దాం.

# విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## - ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**మొదటి పేజీ తరువాయి...**

ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ తరగతి గది దేశ భవిష్యత్తు నిర్మాణంలో ప్రాముఖ్యత కలిగి ఉంటుందని, తరగతి గది జ్ఞానాన్ని అందించే



కర్మాగారం అని అన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరిని అలరించాయి. ఉమ్మడి జిల్లాల ఆశ్రమ పాఠశాలలలో ఉత్తమ సేవలు అందించిన 64 మంది ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గిరిజన సంక్షేమ శాఖల ఉపసంచాలకులు అంబాజీ, రమాదేవి, జనార్ధన్, ఆర్. సి. ఓ. అగస్టీన్, పి వి టి జి ఎ. పి. ఓ. మెస్రం మనోహర్, ఉమ్మడి జిల్లాల సంక్షేమ శాఖల అధికారులు, క్రీడా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టర్మినేట్ అయిన 43 మంది జేఎంఈటీ ట్రైనీల

# జీవితాల్లో వెలుగులు

## - పునర్నియామకానికి ఉత్తర్వులు జారీ.- క్రమశిక్షణతో పనిచేస్తూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి - సీ అండ్ ఎండీ ఎన్.బలరామ్ నాయక్

**శ్రీరాంపూర్ , సెప్టెంబరు 06, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి



విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా సింగరేణి యాజమాన్యం శనివారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు వారికి మరొక అవకాశాన్ని కల్పించేలా ఉత్తర్వులు విడుదల అయ్యాయి. గతంలో వీరంతా విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. అయితే వీరిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై ఇటీవల డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) కు మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా టర్మినేట్ అయి పునర్నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలకు ఇది తాజా నియామకంగా గుర్తించడం జరుగుతుంది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ వివరాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించవలసి ఉంటుంది. అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు. తిరిగి ఉద్యోగంలో చేరిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలు తమ మొదటి సంవత్సరంలో తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాలి.

## మరో అవకాశం రావడం అదృష్టం.. కష్టపడి పనిచేయండి

ఈ ఒప్పందం ప్రకారం 24.07.2025 నాటికి టర్మినేట్ అయిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీల (జేఎంఈటీ) వయసు 45 సంవత్సరాల కంటే తక్కువ ఉండి , హైపర్ కమిటీలో దరఖాస్తు చేసుకొని మెడికల్ టెస్టులలో ఫిట్ అయినవారికి జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ (జే ఎమ్ ఈ టి), టి అండ్ ఎస్ గ్రేడ్ – సి గా పునర్నియామక పత్రాలను త్వరలో అందజేస్తామని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ తెలియ జేశారు. తిరిగి ఉద్యోగాల్లో చేరుతున్న వీరంతా క్రమశిక్షణతో పనిచేసి వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోటీ మార్కెట్ లో ఉద్యోగాలను సాధించడం అతి కష్టంగా ఉంటోందని, అలాంటి సమయంలో ఒకసారి తొలగింపునకు గురైనప్పటికీ మరో విలువైన అవకాశం ఇస్తున్న కంపెనీకి ఉత్తమ సేవలు అందించాలని కోరారు.

## సంకల్ప్ ప్రత్యేక కార్యక్రమంలో చట్టాలపై అవగాహన

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యువరాజు

**మొదటి పేజీ తరువాయి...**

లింగ సమానత్వం, ప్రాథమిక హక్కులతో పాటు నూతనంగా అమలులోకి వచ్చిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుతం ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారని, అంతరిక్షం వరకు వెళ్లే ఆత్మస్థైర్యం, ఓర్పు మహిళలకు సొంతమని అన్నారు. అక్షరాస్యత, పాలన, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో ప్రాతినిధ్యం వహిస్తూ మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఆరోగ్యం, విద్య, పౌష్టిక ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బేటి బచావో–బేటి పడావో కార్యక్రమాల ద్వారా బాలికల సంరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మహిళల సంక్షేమం కోసం హెల్ప్ లైన్ నంబర్లు 1098, 181,112,14567,1930, 100 వంటి వాటిపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ దేవేందర్, వాంకిడి కళాశాల ప్రిన్సిపల్ చంద్రయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా ప్రదర్శన

**కాసిపేట, సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2025 రెండవ సాధారణ ఎన్నికల భాగంగా ఎంపీటీసీ/ జడ్పిటిసి వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్ల తుది జాబితాలను



నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, ఎంపీఓ షేక్ సఫ్దర్ అలీ, సీనియర్ సహాయకుడు ఆకుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సిరికొండ, సెప్టెంబర్ 6 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సిరికొండ హింది పండిత్ సంతోష్ జాదవ్, పోన్న, రమేష్, కైలాస్లకు శనివారం ఘన సన్మానం చేశారు. ఎంఈఓ పి. సునీల్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన విజయ్కుమార్, ఆనంద్, కళ్యాణ్లను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, సూర్యప్రకాష్, సంతోష్, జగదీష్, ప్రతిమ, ఇమామ్, దత్తు,నవీన్, రంజాన్, ప్రకాష్ ,ఆనంద్, జింక మల్లేష్,లక్ష్మణ్, రషీద్ ,తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**నస్పూర్, సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్:**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుక ను పురస్కరించుకొని, లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోదావరి ఆధ్వర్యంలో,ఉపాధ్యాయులకు సన్మానాలు




చేసినారు. మంచిర్యాల శంకరయ్య అపార్ట్మెంట్లో ఉత్తమ ఉపాధ్యాయులను అపార్ట్మెంట్ వాసులు, లైన్స్ క్లబ్ కలిసి, ఘనంగా సన్మానించినారు. మంచిర్యాల డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రపాణి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అర్చన, లక్షట్ పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రన్సిపాల్ లక్ష్మణ రావు,ఆర్ .నర్సింగ్ రావు, డి ప్రమీల రాని, జి నాగేందర్ రావు, బి రమాదేవి, కె వాణీ, ఎం రమణయ్య , డి సునీత దేవి, లను ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోదావరి అధ్యక్షుడు లయన్ మట్టపల్లి సంపత్ రావు , కార్యదర్శి లయన్ చిలువెరు శ్రీనివాస్,కోశాధికారి లయన్ సునీల్,పి జెడ్ సి లయన్ చక్రధర్ రావు, లైన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ను సన్మానించిన బిజెపి నాయకులు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్:**

పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ను శనివారం రోజున తాండూర్ మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పెన్షన్ లు పెంచాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా సన్నాహక సదస్సులో బిజెపి నాయకులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజి, బిజెపి జిల్లా కార్యదర్శి రామగౌని మహీధర్ గౌడ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు పులగం తిరుపతి కోయిల్కార్ గోవర్ధన్,జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘర్ష్ శీతల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్,బిజెపి తాండూర్ మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, బిజెపి నాయకులు నల్లుల సంగీత తదితరులు పాల్గొన్నారు.



### సూర్య వార్తకు స్పందన

## మంచినీటి సరఫరా పైపుకు మరమ్మత్తు

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 6 సూర్య మేజర్ న్యూస్**

నిన్న సూర్య దినపత్రికలో ప్రచురితమైన వార్తకు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ స్పందించినారు. ఆయన ఆదేశాల మేరకు మున్సిపల్ నీటి




సరఫరా విభాగం సిబ్బంది లీకేజీ అవుతున్న నీటి పైపుకు పకడ్బందీగా మరమ్మత్తులు చేసినారు. తక్షణమే స్పందించిన మున్సిపల్ కమిషనర్ కు, వాటర్ సప్లై సిబ్బందికి కాలనీవాసులు ధన్యవాదములు తెలిపినారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

### భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా అధికారి

### ద్విచక్ర వాహనంపై ఎస్పీ, ఏఎస్పీ పురవీధుల్లో

### తిరుగుతూ నిమార్జనం శోభాయాత్రను పరిశీలించారు

### కుటుంబ సభ్యులతో కలిసి

### గణేష్ నిమజ్జన లో పాల్గొన్నా - జిల్లా ఎస్పీ

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో భారీ బందోబస్తు నడుమ శుక్రవారం రోజున గణేశ్ నిమార్జనం ఉత్సవాలు అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించారు. నిమార్జన ఘాట్ల వద్ద ట్రాఫిక్ మరియు ఇతర



డ్యూటీల కోసం మొత్తం 600 మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తు కోసం నియమించారు. నిమార్జన ప్రాంతంలో సీసీ కెమెరాలు, బోట్స్, రోప్స్, డీడీఆర్ఎఫ్ బృందం, ఈతగాలను అందుబాటులో వుంచారు. శోభాయాత్ర





సమయంలో జిల్లా ఎస్పీ, ఏఎస్పీ కలిసి ద్విచక్ర వాహనంపై విధుల్లో తిరుగుతూ అటు భద్రత ను పర్యవేశిస్తూ, ఇటు ప్రజలో ఉత్సవాన్ని నింపారు. జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం వద్ద ప్రతిష్ఠించిన మట్టి వినాయక విగ్రహాన్నికి కుటుంబ సమేతంగా పూజలు చేసి నిమార్జనంలో ఎస్పీ దంపతులు పాల్గొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతి భద్రతల మధ్య విజయవంతంగా ముగియడానికి సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మరియు ప్రజలకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీని కలిసిన డీఎస్పీ వాహీఉద్దీన్

**కాగజ్నగర్ , సెప్టెంబర్ 6 , సూర్య మేజర్ న్యూస్ :**

కాగజ్ నగర్ కు ఇటీవల హైదరాబాద్ లోని రైల్వే మరియు రోడ్ సేఫ్టీ విభాగంలో విధులు నిర్వహించే మహీయుద్దీన్ బదిలీపై కాగజ్నగర్ కు నూతన సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నేడు శనివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ని కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రజలతో మమేకమై శాంతి భద్రతలను కాపాడాలని డీఎస్పీ వాహీఉద్దీన్ కి సూచించారు.



### బ్లూ భీమ్ యూత్ ఆధ్వర్యంలో

## ఉపాధ్యాయులకు సన్మానం

**తలమడుగు సెప్టెంబర్ 6 సూర్య మెజర్ న్యూస్:**

ప్రతి ఒక్క విద్యార్థి మీ ఎదుగుదలకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువద్దని బ్లూ భీమ్ యూత్ అధ్యక్షులు జి.ప్రేమేందర్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం రోజు ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను నిర్వహించగా ఈ కార్యక్రమానికి బ్లూ భీమ్ యూత్ సభ్యులు హాజరైనారు. యూత్ సభ్యులు మరియు జిల్లా మాల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నేతల గంగన్న లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా జిల్లా కలెక్టర్ డీఈవో చేతుల మీదుగా అవార్డు అందుకున్న రాజేందర్ ను శాలువాతో సత్కరించి




అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఎంఈఓ వెంకట్ రావు తో పాటు ఉపాధ్యాయులందరినీ శాలువాతో సత్కరించి వారి సేవలను యూత్ సభ్యులు కొనియాడారు. ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులను సైతం శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి, మురళీధర్, రాజేందర్, రాకేష్, చంద్రమ్మ, సుమలత ,స్వప్న మరియు మాల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నేతుల గంగన్న, బ్లూ భీమ్ యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ సభ్యులు అఖిలేష్, ప్రవీణ్, అశోక్, రాజు, వినయ్, ఉపేందర్, తరుణ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డీజే లను సీజ్ చేసిన రురల్ సీఐ ఫణిందర్

**తలమడుగు సెప్టెంబర్ 6 సూర్య మేజర్ న్యూస్:**

సుప్రీంకోర్టు నియమ నిబంధనలకు విరుద్ధంగా అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు చేపడతామని రూరల్ సీఐ కే. ఫణిందర్ అన్నారు. తలమడుగు మండలంలోని శుక్రవారం రోజు సుంకిడి మరియు కోడద్



గ్రామాల్లోని వినాయకుల నిమర్జనం సందర్భంగా సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా డీజే లను తీసుకురావడం జరిగింది. సీఐ ఫణిందర్, ఎస్సై రాధిక లు మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా ప్రజలను ఇబ్బందులు కలిగించిన రెండు డీజే లను సీజ్ చేసినట్లు తెలిపారు. లేజర్ లైట్ లు అధిక శబ్దంగాల ఎక్కువ డీజే సెటప్ తీసుకువచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడానికి చూసిన ఆపరేటర్ల పై డీజే వాహనాలపై కేసును నమోదు చేశామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును ఎవరు అతిక్రమించిన చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

### కీర్తిశేషులు చుంచు పోచమ్మ కు

## నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ

**నస్పూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా నస్పూర్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చుంచు శంకర్ వర్మ తల్లి చుంచు పోచమ్మ స్వర్గస్తులైన సందర్భంగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ శనివారం సిసిసి టౌన్షిప్ లోని



శంకర్ వర్మ నివాసంలో కీర్తిశేషులు చుంచు పోచమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ వర్మ మాట్లాడుతూ, మా తల్లి చనిపోయిన సమయంలో అన్నకి బిజీ షెడ్యూల్ ఉండడం వల్ల రాలేకపోయారు. ఈరోజు వచ్చి మా కుటుంబ సభ్యులను ఓదార్చి, మాకు ధైర్యాన్ని నింపిన మందకృష్ణ మాదిగ అన్నకు కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జానపద శరత్ బాబు, జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గద్దల బానయ్య, వంతెన మల్లేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు నక్క ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓను

## సత్కరించిన ఐఎన్టియుసి నాయకులు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ కు నూతనంగా బదిలీపై వచ్చిన డివైసిఎంఓ డాక్టర్ మధుకుమార్ ని ఐఎన్టియుసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ & సీనియర్ ఉపాధ్యక్షులు కాంపల్లి సమ్మయ్య , మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగ కలిసి ఘనంగా సన్మానించి జ్ఞాపికని అందించడం జరిగింది. అందులో భాగంగా కాంపల్లి సమ్మయ్య, దేవి భూమయ్య మాట్లాడుతూ.. మన యొక్క ఏరియా హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం వచ్చినటువంటి కార్మికులకు , కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించే విధంగా తగు చర్యలు తీసుకోనగలరని విజ్ఞప్తి చేసినారు. అందుకుగాను డాక్టర్ మధుకుమార్ సానుకూలంగా స్పందించి మెరుగైన వైద్యం అందించుటకు గాను ఇంకా కావలసిన ఆధునీకరమైన వైద్య పరికరాలను ఏర్పాటు చేయుటకు తన వంతు కృషి చేస్తానని చెప్పినారు. ఈ యొక్క కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు మిట్ట సూర్యనారాయణ, వెంకటస్వామి, సంఘ బుచ్చయ్య, జగన్నాథ చారి, మేకల రాజయ్య, ఏరియా కమిటీ సభ్యులు, ఐఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు.



## చంద్రగ్రహణం సందర్భంగా అడెల్లి ఆలయం మూసివేత

**సారంగాపూర్, సెప్టెంబర్ 7,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి ఆలయం సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఆదివారం ఒంటి గంట నుండి మూసి ఉంటుందని, ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఆలయం మూసి వేయడం జరుగుతుందని, అయన వెల్లడించారు. సోమవారం రోజు ఉదయం చంద్రగ్రహణం ముగిసిన తరువాత ఆలయంలో సంప్రోక్షణ అభిషేక పూజల అనంతరం అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారని, భక్తులు సహకరించాలని ఆయన కోరారు.

### విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేసేది

## గురువులే..ప్రిన్సిపాల్ ఎం రమేష్

### - శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**మందమర్రి, సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేసేది గురువులేనని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ అన్నారు. శనివారం మందమర్రి పట్టణంలోని




శ్రీ చైతన్య పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధకృష్ణ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ ఎం రమేష్, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం రమేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత స్థానం పొందే విశిష్ట వ్యక్తిత్వం గురువుదేనని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసి జీవితాన్ని మలిచే శిల్పి గురువు అని గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయుడు నిరంతరం విద్యార్థిగా ఉన్నప్పుడే దేశానికి ఉత్తమ పౌరులను అందించగలరని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరినప్పుడే ఉపాధ్యాయుడికి సంతృప్తి అని అన్నారు. అధ్యాపకులను విద్యార్థులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, సి బ్యాచ్ ఇన్చార్జి లావణ్య, ప్రైమరీ ఇంచార్జి నూకల సునీత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హాస్టల్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

### - ఎం పి డి వో ఖాజా అజీజుద్దిన్

**వాంకిడి సెప్టెంబర్ 6,సూర్య మేజర్ న్యూస్**

హస్టల్ పరిసరాలలో నిత్యం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తు శుభ్రంగా ఉంచాలని ఇంచార్జ్ ఎంపిడివో ఖాజా అజీజుద్దిన్ అన్నారు. శనివారం మండలంలోని బంబార ఆశ్రమ పాఠశాలను సందర్శించి పరిసరాలను, స్టాక్ రూమ్ను పరిసిలించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో తాజా కూగాయలు వాడాలని అన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యతతో కూడిన విద్యను అందించాలని తెలిపారు. ఏఎన్ఎమ్ అన్ని వేలల అందుబాటులో ఉండాలని, జ్వరం, తదితర మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పంచాయతి కార్యదర్శి దుర్గం ధర్మయ్య.. పాఠశాల సిబ్బంది ఉన్నారు.



సూర్య
www.suryaa.com



### విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు

## ఉపాధ్యాయులే పునాది వెయ్యాలి

### సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరెస్పాండెంట్ ఈదునూరి సారంగరావు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు పునాది వేస్తారని రామకృష్ణపూర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరెస్పాండెంట్ ఈదునూరి సారంగరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా



పాఠశాల యాజమాన్యం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గురువే విద్యార్థులకు ఆదర్శ దైవమని, గురువు చూపిన బాటలో విద్యార్థులు నడిచినట్లైతే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులే పునాది వేస్తారని, అహర్నిశలు శ్రమిస్తూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు నిర్విరామంగా పనిచేస్తారని తెలిపారు. పాఠశాలలో విద్యను అభ్యస్తున్న విద్యార్థులు ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సల్ల రమేష్, పి.రామలక్ష్మి, రజిత, గౌతం కుమార్, శ్రావణి, రజిత, సుదీప పాల్గొన్నారు.

### ఉత్తమ ఉపాధ్యాయురాలికి

## ఖుష్బూ గుప్తా ఐఏఎస్ ఘనంగా సన్మానించారు

ఉట్నూర్ సూర్య మేజర్: ఉట్నూర్ పీఎంఆర్సీ లో నిర్వహించిన గురుపూజోత్సవ ,ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన సభ లో , శ్రీమతి ఖుష్బూ గుప్తా ఐటీడీఏ పి. ఓ తెలంగాణ గిరిజన గురుకుల రెసిడెన్షియల్ డిగ్రీ



కళాశాల (మహిళ), ఉట్నూర్ లో వైస్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి కొరిమి ప్రత్యూష ను ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే . వెడ్మ భోజ్జు పటేల్ డి.డి జాదవ్. అంబాజీ ఆసిఫాబాద్ డి.డి. రమాదేవి. ఆర్. సి. ఓ అగస్టీన్ మరియు ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

### సోనాల పశు వైద్యశాల

## సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానులి

### - లిఏఐసీసీ రాష్ట్ర విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ తుల అరుణ్లి

**బోథ్: సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్:**

సోనాల మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో నెలకొన్న సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని ఏఐసీసీ రాష్ట్ర విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన పశు వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం, లోకల్ నాయకులు గత పది సంవత్సరాలుగా ఈ భవనాన్ని పట్టించుకోకుండా, కనీసం మరమ్మత్తులు చేయకుండా శిథిలావస్థకి తీసుకొచ్చారని అన్నారు. ఇందులో రెగ్యులర్ డాక్టర్ లేదన్న విషయాన్ని తెలుసుకుని జిల్లా పశు వైద్యాధికారి రామారావు తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ స్టాఫ్ లేనందున ఇట్టి సమస్యపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. నూతన భవన నిర్మాణ అంశంపై పశు సంవర్థక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి నూతన భవనం మంజూరు చేయిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల పోతన్న, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్, పిఎసిఎస్ డైరెక్టర్ పోశెట్టి, బీసీ సెల్ అధ్యక్షులు జూంగాల భోజన్న, మాజీ సర్పంచ్ వినోద్, అమృత్ రావ్, సుదర్శన్,హేమనరావ్, మహేందర్, జాకెష్, కొడప ప్రభాకర్,చెట్లపెల్లి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ ఐఎఫ్టియుఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల స్థితిగతుల పైన సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహించే నేపథ్యంలో శనివారం ఉదయం రామకృష్ణ ఫుడ్ సివిల్ కార్యాలయంలో పని చేస్తే కాంట్రాక్ట్ కార్మికులు చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ యూనియన్ నాయకుడు మంద శంకర్, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈసదస్సుకు సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు యాజమాన్యం తక్షణం వేతనాలు పెంచాలని, సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ప్రస్తుత వార్షిక లాభాల్లో 15% వాటా ను కేటాయించాలని అదేవిధంగా సీ.ఎం. పి.ఎఫ్, బుక్స్ ఇవ్వాలని, అన్నారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు



చెల్లించడంలో వైఫల్యం చెందుతున్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడంలో గుర్తింపు ప్రాతినిత సంఘాలు సింగరేణి యాజమాన్యం పైన ఒత్తిడి చేయడం లేదు. ఇలాంటి తరుణంలో సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం రోజున హైదరాబాదు లోనీ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించబోతున్నాము ఈ సదస్సుకు భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐఎఫ్టియు) జాతీయ అధ్యక్ష కార్యదర్శులు అపర్ణ , టి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఐ కృష్ణ, ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొని మాట్లాడుతారు, ఈ సదస్సులో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పైన భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించ బోతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటాక్ట్ కార్మికులు జక్కుల శ్రీనివాస్, నరేష్, వెంకటేష్, ఆశీర్వాదం, శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్, రామన్న, రాజన్న, అప్పారావు, మహేష్, నరసమ్మ, రాణి, సుజాత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## డోంగర్గాం గ్రామానికి కాంగ్రెస్ పార్టీ ఆదరణ

### - బాధిత కుటుంబానికి సరుకుల పంపిణీ

**వాంకిడి సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి: మండలంలోని డొంగర్ గాం గ్రామానికి చెందిన ఓ బాలింత మహిళ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సబ్యులకు కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాంనాయక్ ఆధ్వర్యంలో



చేయుతనిచ్చారు. శనివారం డొంగర్గాంలోని బాధిత కుటుంబ సబ్యులను పరామర్శించి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్యాంనాయక్ మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించేలా కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీపక్ ముండె, మాజీ ఎంపిటిసి మారుతి, విలాస్, గోవింద్ రెడ్డి, నాగ్సేన్, రహీమ్, విగ్నేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### కేయూ ఓపెన్ పీజీ, డిగ్రీ కోసం

## 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోండి

- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలోని ఎస్డిఎల్సిఈ స్టడీ సెంటర్ లో ప్రవేశాలు
- అందుబాటులో పీజీలో ఎంఏ అన్ని సబ్జెక్టులు, ఎంకామ్, డిగ్రీలో అన్ని కోర్సులు
- ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గల కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య (ఎస్ డి ఎల్ సి ఈ) పిజి, డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26 లో పీజీ లేదా డిగ్రీ చేసేందుకుగాను ఈనెల 10వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పీజీలో ఎంఏలో అన్ని సబ్జెక్టులలో, ఎం.కామ్ చదివేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే ఓపెన్ డిగ్రీలో బిఏ, బీకాం, బీఎస్సీ అన్ని కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. దూరవిద్య ద్వారా పీజీ లేదా




డిగ్రీ చేయాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీజీ చేసేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-770 ద్వారా, మరియు డిగ్రీ చదివేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-043 ద్వారా ఆన్లైన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకొని ప్రింట్ అవుట్ కు సంబంధిత సర్టిఫికెట్లు జతచేసి 2 సెట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గల కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య స్టడీ సెంటర్లో అడ్మిషన్ అప్లికేషన్ ఫామ్స్ నింపి అందజేయాలని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. వివరాలకు 9959269975 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.

## పుల్లూరి సోదరులకు మాతృవియోగం

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మాజీ వార్డ్ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్, మాజీ ఎంపిటిసి పుల్లూరి కళ్యాణ్ సోదరుల మాతృమూర్తి అనారోగ్యంతో శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందడం జరిగింది, రెండవ వార్డ్ జ్యోతి నగర్



లోని వారి స్వగృహంలో శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వార్డ్ కౌన్సిలర్లు, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, వివిధ యూనియన్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని వారి తల్లి పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ.. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నిర్మల్ పట్టణంలో ఘనంగా ప్రారంభమైన గణేష్ శోభాయాత్ర

**నిర్మల్ సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని బుధవారపేట్ గణేశ మండపం వద్ద ప్రత్యేక పూజా



కార్యక్రమాలు నిర్వహించి, గణేష్ నిమజ్జన శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన,పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**మందమర్రి, సెప్టెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

గురుపూజోత్సవం సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని పలువురు స్థానిక ప్రముఖులు ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన




ఉపాధ్యాయులను మండల విద్యాధికారి ఎం దత్తమూర్తి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, బాలల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ సార తస్నీమ్ లు ఘనంగా శాలువాతో సన్మానించి, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులను సహచర ఉపాధ్యాయులు, సన్నిహితులు అభినందనలు తెలిపారు.